www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
బుధవారం 30 ఆగస్టు 2023

ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లోని సబ్ పోస్టాఫీసులో మంగళవారం ఆధార్ సేవా కేంద్రాన్ని ఐపీఓ సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సేవా కేంద్రంలో ఆధార్ నమోదు, సవరణలు, చిరునామా మార్పులు, డాక్యుమెంట్ సవరణలు చేసుకోవచ్చని సూచించారు. ఆధార్ కార్డును 15 సంవత్సరాల నుండి అప్‌డేట్ చేయని పక్షంలో అది పని చేసే అవకాశం ఉండదని, దానిని అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీపీఎంలు రాజేష్, మల్లిఖార్జున్, సుధాకర్, సత్యనారాయణ, పోస్టాఫీసు సిబ్బంది సంతోష్, భాస్కర్ పాల్గొన్నారు.



బోండ్ల భార్గవ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే రామన్న

నవతెలంగాణ-తలమడుగు

గుజరాత్‌లో నిర్వహించిన 36 యోగా నేషనల్ గేమ్స్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఇద్దరిలో ఒకరు మండలంలోని అర్లి-కె గ్రామానికి చెందిన బోండ్ల భార్గవ్ కావడంతో ఆయనను మంగళవారం ఎమ్మెల్యే జోగు రామన్న సన్మానించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ ప్రియదర్శిని స్టేడియంలో మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు తిరుపతిరెడ్డి, చేతన్, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.



మంచిర్యాల టికెట్ బీసీలకే కేటాయించాలి

- బీసీ రాజ్యాధికార ఐక్య వేదిక నాయకులు
- జిల్లా కేంద్రంలో బీసీల భారీ ర్యాలీ

నవతెలంగాణ - హాజీపూర్

మంచిర్యాల నియోజకవర్గ టికెట్ బీసీలకే కేటాయించాలని బీసీ రాజ్యాధికార ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి హాజీపూర్, లక్షెట్టిపేట్, దండేపల్లి మండలాల్లో భారీ సంఖ్యలో బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. బీసీ రాజ్యాధికార ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చుంచు రాజ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో బీసీ ఐక్య వేదిక నాయకులు బొడ్డు రఘునందన్, గాజుల ముఖేష్ గౌడ్, ముత్తె సత్తయ్య, డాక్టర్ పూజారి రమణ, డాక్టర్ నీలకంఠేశ్వర్‌గౌడ్, నీలి శ్రీనివాస్ మాట్లాడారు. నాలుగు పర్యాయాలు అసమర్థ ఎమ్మెల్యే, దొర పాలనలో నియోజకవర్గం వెనుకబడిందన్నారు. కేవలం తన అనుచరులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందజేశారన్నారు. విస్తారమైన సహజ వనరులు గోదావరి నది, బంగారు పంటలు పండే సారవంతమైన వ్యవసాయ భూములు, బొగ్గు నిక్షేపాలు, సిమెంటు, సున్నపు రాయి, లక్షల ఎకరాల వ్యవసాయ భూములున్నాయని తెలిపారు. గూడెం లిఫ్ట్ ద్వారా 3టీఎంసీల నీరు తప్ప మన జిల్లాకు హక్కుగా రావాల్సిన నీటి వాటా 35టీఎంసీ నీరు దోపిడీకి గురవుతుందన్నారు. గోదావరి నదిపై ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా జిల్లాకు హక్కుగా దక్కాల్సిన నీటి వాటా 35 టీఎంసీలు దక్కకుండా ఇతర ప్రాంతాలకు 360 కిలో మీటర్ల దూరం నీరు తీసుకుపోతుంటే



ఇక్కడి రాజకీయ నాయకులు గోదావరి, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు హారతులు ఇస్తున్నారని విమర్శించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను తరలించడానికి కోల్డ్ స్టోరేజీలు లేకపోవడంతో నష్టాల పాలవుతున్నారని తెలిపారు. మాతా శిశు ఆస్పత్రిని కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం ముంపు ప్రాంతంలో నిర్మించారని పేర్కొన్నారు. ఒకప్పుడు లక్షా15వేల మంది కార్మికులతో కళకళలాడిన సింగరేణి నేడు 42,773 కార్మికులకు కుదించబడిందని తెలిపారు. ఓపెన్‌కాస్టులతో గ్లోబల్ వార్మింగ్ ఏర్పడి ఈ ప్రాంతానికి తీవ్రమైన పర్యావరణ నష్టం జరుగుతోందన్నారు. గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పైపుల నాణ్యతమ పెంచి, నీటి కెపాసిటిని పెంచాలన్నారు. పండిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కాలానుగుణంగా ఖర్చులు పోను 50శాతం లాభం లభించే విధంగా గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. మంచిర్యాలలోని బెల్లంపల్లి చౌరస్తాలో ప్రభుత్వం జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్టించి పూలే చౌరస్తాగా నమకరణం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణను వెంటనే చేపట్టాలన్నారు. బీసీ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్ కేటాయించాలని, లేకపోతే స్వతంత్రంగా పోటీ చేసి బీసీల ఐక్యత చాటి అగ్రవర్ణాల కుట్రలను తిప్పికొడతామని ప్రతిజ్ఞ చేశారు.

మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమసమాజ నిర్మాణానికి పాటుపడ్డ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ తెలుసుకుని వారి ఆశయ సాధనకు పాటు పడాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాటే 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి సమర్పించారు. కార్యక్రమ అతిథులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాహితీ రంగంలో విశేష సేవలందించి సమాజ అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాటే అని అన్నారు. ఆయన జయంతి వేడుకలను దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లోనూ ఘనంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తిని ఆదర్శంగా తీసుకుంటూ నవసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు ఇజ్జగిరి నారాయణ, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, మహిళా అధ్యక్ష కార్యదర్శులు స్వరూప రాణి, మమత, పర్వీన్, నాయకులు సాజిదోద్దీన్, ఎజాజ్, కరుణ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై టీడీపీ నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పెరుగు ఆత్మరామ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పేదలకు గృహ నిర్మాణానికి 5 నుండి 6 లక్షలు చెల్లించాలన్నారు. నిరుద్యోగ భృతి 3016 ఇవ్వాలని, రైతుల రుణమాఫీకి సంబంధించి వడ్డీ కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ధరణి లోపాలు సవరించడంతో పాటు అటవీ ప్రాంతంలో సాగు చేసుకుంటున్న గిరిజనేతరులకు కూడా పట్టాలు అందించాలన్నారు. దళితులకు మూడెకరాల భూమి, గిరిజనులకు, మైనార్టీలకు ఇచ్చిన హామీలో భాగంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గుండి వాగు బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవిదాస్, పార్లమెంట్ అధ్యక్షులు దౌలత్‌కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల్కర్ సాయిరాం, నాయకులు రాచబత్తుల మల్లికార్జున్, విజయ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామిల్ల మహేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి కుమార్ పాల్గొన్నారు.

ఉచిత కంటి శిబిరాలకు స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరంలో 24 మందికి పరీక్షలు నిర్వహించగా, పది మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి బెల్లంపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తామాలజిస్టులు వసీ, గోపి పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 21 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఏడుగురిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరికి విడతల వారీగా ఆపరేషన్లు చేయించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు.

సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో పల్లిపట్టీలు పంపిణీ

నవతెలంగాణ - పెంచికల్‌పేట్

శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ సంజీవనగర్, పెంచికల్‌పేట్, ఎంపీయూపీఎస్ ముంబాయిగూడ పాఠశాలలో ట్రస్టు సమన్వయకర్తలు గట్టు మల్లేశం, రఘువీర్‌సింగ్ విద్యార్థులకు మధుసూదన్‌సాయి 44వ జన్మదినోత్సవం సందర్భంగా పల్లిపట్టీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థలో ఉచిత విద్య, వైద్య సౌకర్యాల గురించి విద్యార్థులకు వివరించారు. జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 25లక్షల పల్లిపట్టీలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు లక్ష్మణ్, శివ, నరసింహాచారి, గంగారాం, ఉపాధ్యాయులు యాదగిరి, శ్రీనివాస్, సుజాత, శ్రీధర్, రమాదేవి, ప్రియాంక పాల్గొన్నారు.

తెలంగాణ గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సూర్యకాంత్

నవతెలంగాణ-తలమడుగు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో మండల కేంద్ర జూనియర్ కళాశాలలో పని చేస్తున్న జంతుశాస్త్ర అధ్యాపకులు పబ్బత్ సూర్యకాంత్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జూనియర్ కళాశాల లెక్చరర్స్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ మహేష్, కృష్ణ, సురేష్, పాపయ్య, దినేష్‌రెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

పల్లెల్లో మొదలైన రాఖీ సందడి

నవతెలంగాణ-కెరమెరి

రెండు రోజులుగా మండల కేంద్రంలోని వివిధ రాఖీ దుకాణాల్లో సందడి నెలకొంది. మారుమూల గ్రామాల నుండి వచ్చే మహిళలు రాఖీలు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల నుండి మహిళలు విద్యార్థులు తమ సొంత గ్రామాలకు వస్తుండడంతో మండల కేంద్రంలోని రాఖీ దుకాణాలు కిటకిటలాడాయి. రాఖీ దుకాణాల్లో వివిధ రకాల రంగురంగుల రాఖీలు ఆకట్టుకుంటున్నాయి.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు టీఎస్‌యూటీఎఫ్ మద్దతు

- బతుకమ్మ ఆడతూ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్‌తో అన్ని విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న సమ్మెకు టీఎస్‌యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో ఒప్పంద పద్ధతిలో జిల్లా వ్యాప్తంగా 15 సంవత్సరాల నుండి 21వేల మంది పని చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖలో ముఖ్యపాత్ర పోషిస్తున్న వీరికి కనీస వేతనం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందురావ్, జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్ షిండే, కాంపెల్లి ఊశన్న, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు విజయలక్ష్మి, తుకారాం, మోహన్, పవన్ సంతోష్, సందీప్, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతూ నిరసన

సమస్యల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న రిలే నిరాహార దీక్ష రెండవ రోజు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. తమ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించేలా చేయమని బతుకమ్మను వేడుకున్నట్లు నాయకులు తెలిపారు. కనీస వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కొప్పుల మోహన్, అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి తుకారాం, జిల్లా నాయకులు గేడేకార్ సంతోష్ కుమార్, పవన్, సందీప్, రాజేష్, వెంకటరమణ, రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

- ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు పోవాలి
- స్టేడియంలో ఘనంగా ధ్యాన్ చంద్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సకల సౌకర్యాలను కల్పిస్తోందని, అన్ని రకాల సహకారం అందిస్తూ క్రీడాభివృద్ధికి పాటు పడుతున్నామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడా జ్యోతి వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేలా మైదానంలో ఏర్పాటు చేసిన హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యేను నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. అంతకుముందు



విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన, ఆరోగ్యకర సమాజ నిర్మాణమే లక్ష్యంగా సీఎం కెసిఆర్ క్రీడలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా వారికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే క్రీడా పాలసీని సైతం ప్రభుత్వం అమలు చేయనుందని తెలిపారు. కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా గిరిజన క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారధి, సాయిని రవికుమార్, హరిచరణ్, కొమ్ము కృష్ణ, రాష్ట్రపాల్, రాజేష్, స్వామి పాల్గొన్నారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివయ్య

ఆదిలాబాద్ : ఆదిలాబాద్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులుగా కొనసాగుతున్న సలెందర్ శివయ్యను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ మంగళవారం హైదరాబాద్‌లోని సంఘ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు ముదిరాజ్ జనజాగృతి కోసమే ముదిరాజ్ మహాసభ ఏర్పాటు చేశామన్నారు. రాజకీయంగా, సామాజికంగా అణిచివేతకు గురవుతున్న ముదిరాజ్ జాతిని రాజకీయంగా చైతన్యం చేసి యాశించే స్థితి నుండి శాసించే స్థితికి తేవడమే సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. అధికార బీఆర్ఎస్ తమ సామాజిక వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం పట్ల శంకర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమింపబడ్డ శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలలో ముదిరాజులది ముఖ్యపాత్ర ఉన్నప్పటికీ కొన్ని రాజకీయ పార్టీలు ముదిరాజులను రాజకీయంగా ఎదగకుండా అణిచివేతకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ సామాజిక వర్గానికి చెందినవారు ఉపముఖ్యమంత్రిగా, మంత్రులుగా చేసిన సందర్భాలు ఉన్నప్పటికీ ప్రస్తుత అధికార పార్టీ తమ జాతిని పూర్తిగా విస్మరించిందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా బొల్ల కరుణాకర్, మద్దెల సంతోష్, ఉపాధ్యక్షులుగా కోలా వనిత, బిఆర్ ఆంజనేయులు, రాస వెంకటి, జింకల కృష్ణ, కార్యదర్శులుగా పందిరి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షునిగా బొమ్మరగోని రాజు, కొటికే రాము, లక్ష్మిగారి ఆంజనేయులుకు నియామక పత్రాలు అందజేశారు.



సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెలోకి..

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు వెంకటమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, అన్నారు. మంగళవారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డీబ్ల్యుఓ మిల్కాకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలన్నారు. ఐసిడిఎస్ బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలన్నారు. పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని, 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1,500, హెల్పర్లకు రూ.750, మినీ వర్కర్లకు రూ.1.250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, 2017 నుండి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్‌చార్జి అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలని కోరారు.



శ్మశాన వాటిక బిల్లులు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటా

- గుర్రాలతండా సర్పంచ్ సకారాం



నవతెలంగాణ-బోథ్

శ్మశాన వాటిక బిల్లులు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని గుర్రాలతండా సర్పంచ్ సకారం మండల సర్వసభ్య సమావేశంలో వాపోయాడు. రైతువేదికలో మంగళవారం ఎంపీపీ తుల శ్రీనివాస్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్పంచ్ సకారాం మాట్లాడుతూ గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్, శ్మశాన వాటిక నిర్మించి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు బిల్లులు రాలేదని వాపోయారు. పనులు చేసి ఇప్పటివరకు పది లక్షల వరకు బాకీల పాలయ్యాయని అన్నారు. ప్రభుత్వం స్పందించక ఉన్నతాధికారులు సకాలంలో బిల్లు ఇవ్వక తెచ్చిన అప్పులు తీర్చలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్ జేఈ నర్సింగ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేశామన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం రూ.99,999 వరకు రుణమాఫీ చేసిందన్నారు. మిగతావి సెప్టెంబర్ నెల చివరి వరకు మాఫీ అవుతాయని తెలిపారు. బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని పలువురు విన్నవించారు. స్పందించిన ఎంపీపీ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడానికి సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీఓ జీవన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రుక్మాన్‌సింగ్, పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ సురేందర్ యాదవ్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలి

- రైతుబంధు లబ్ధిదారులు



నవతెలంగాణ-కౌటాల

ప్రతిపక్ష పార్టీల నాయకులు నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలని రైతుబంధు లబ్ధిదారులు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు దళితబంధు లబ్దిదారుల వద్ద నుండి లంచాలు వసూలు చేశారని ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండించారు. దళితబంధు పథకం కింద రూ.10లక్షలు కేసీఆర్ ప్రభుత్వం అందజేసిందని, మా వద్ద నుండి లంచాలు వసూలు చేస్తున్నారని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పేరు చెడగొట్టడానికి ఆరోపణ చేస్తున్నారని తెలిపారు. తాము ఎవరికి ఒక్క పైసా కూడా లంచం ఇవ్వలేదని, ఎవరికైనా ఇచ్చినట్టు ప్రతిపక్ష పార్టీల నాయకులు రుజువు చేస్తే తిరిగి వారికే రూ.10 లక్షలు అందజేస్తామని తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, వారికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. విలేకరుల సమావేశంలో ఎర్రోళ్ల ఎర్రయ్య, గొడిసెల రాజేష్, అరికిల్ల భీంరావు, పలువురు దళితబంధు లబ్దిదారులు ఉన్నారు.

పెంచికల్‌పేట్ : ఎమ్మెల్యే కోనేరు కోనప్పపై బీజేపీ నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు నిరాధార ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నట్టు దళితబంధు లబ్దిదారులు సదాశివ్, నారాయణ, లాంచు తెలిపారు. దళితబంధులో ఎమ్మెల్యే కోనప్ప రూ.2 రూ.3లక్షలు తీసుకొని దళితబంధు ఇస్తున్నట్టు వచ్చిన ఆరోపణలను ఖండించారు.

రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తిక్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గతంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన మేరకు రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌రావు అధ్యక్షతన కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి డిఆర్వో సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించిన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయడానికి సీఎం అసెంబ్లీ సాక్షిగా 13500 పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయితే 5089 పోస్టులు మాత్రమే భర్తీ చేయడానికి విద్యాశాఖ మంత్రి ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో సంవత్సరానికి అనేక మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు డిఎడ్, బిఎడ్ చేసి వేలాది రూపాయలు పోసి కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటిస్తోందని నిరుద్యోగుల్లో ఆశలు రేగాయని వాటిని వమ్ము చేస్తూ అత్యంత తక్కువ పోస్టులు భర్తీ చేయడం దారుణమని పేర్కొన్నారు. వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గెడం టికనంద్, ఉపాధ్యక్షులు ఆత్మకురి సతీష్, దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

మినిస్టీరియల్ స్టాఫ్‌ను నియమించాలి

నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియాలో అన్ని గనుల డిపార్ట్మెంట్లలో మినిస్టీరియల్ స్టాఫ్ తక్కువగా ఉందని, వెంటనే నియమించాలని కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ముస్కె సమ్మయ్య అన్నారు. మంగళవారం ఎస్ఆర్పి 3, ఎస్ఆర్పి1 గనులలో సిక్క రెప్రజెంటిటీస్‌ని గని మేజర్లకు పరిచయం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో అన్ని గనులు డిపార్టెంట్లలో మినిస్టీరియల్ స్టాఫ్ చాలా తక్కువగా ఉన్నారని, ఐఈడి లెక్కల ప్రకారం ప్రతి గనిలో కనీసం 50శాతం కూడా స్టాఫ్ లేరని తెలిపారు. కొన్ని గనులలోనైతే ఒక క్లర్క్‌కు రెండు సీట్ల ఆర్డరైజేషన్ ఇచ్చి డ్యూటీలు చేయించుచున్నారని వాపోయారు. ఇది ఏమాత్రం భావ్యం కాదని, అందువల్ల సంబంధిత గనుల అధికారులు, మేనేజ్మెంట్‌కు స్టాఫ్ కొరత గురించి, వారి ఇబ్బందుల గురించి తెలియజేయడం ద్వారా ఈ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే సరైన మౌలిక సదుపాయాలు కూడా లేవని, చాలా కాలం క్రితం సమకూర్చిన టేబుళ్ళు, బీరువాలు, కుర్చీలు, సిస్టమ్స్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్రి బుచ్చయ్య జాయింట్ సెక్రెటరీ, సీనియర్ అసిస్టెంట్ ప్రభు శివశంకర్, మినిస్టీరియల్ స్టాఫ్ బి.కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడుగా సాడిగె రాజ్ కుమార్

నవతెలంగాణ-ఉట్నూర్



బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడుగా సాడిగె రాజ్ కుమార్ నియమిస్తూ ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు రాజ్ కుమార్‌ను ఆయన సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటుగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికలకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జైవంత్‌రావ్, వైస్ ఎంపీపీ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన తుమ్మ చిన్నబాబు. ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఆడే గజేందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అయిన వెంట కాంగ్రెస్ నాయకులు గుడాల శేఖర్, భోజన్న, చెట్లపల్లి అనిల్, బత్తుల రమేష్, విజయభాస్కర్‌రెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మైపాల్ రెడ్డి, తుమ్మ పోత, బెన్నీ పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం..



నవతెలంగాణ-బోథ్

ఈ ఎన్నికల కంటే ముందే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, చేయలేకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని బోథ్ రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతులు ఎడ్లబండ్లతో ప్రధాన వీధుల గుండా దాదాపు 100 ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ చేరుకొని గత 45 రోజులుగా జరుగుతున్న రిలే దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 45 రోజుల నుంచి రిలే దీక్షలు కొనసాగుతున్న ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు కూడలేదన్నారు. రెవెన్యూ డివిజన్ ప్రకటించకపోతే రైతు కుటుంబాలను ఓట్లు అడగవద్దని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

బాసర ఆలయం వద్ద బాంబుల కలకలం



నవతెలంగాణ-బాసర

సరస్వతిదేవి అమ్మవారి సన్నిధిలో బాంబుల బ్లాస్టింగ్ కలకలం రేపింది. ఎలాంటి అనుమతులు లేకుండా సదరు కాంట్రాక్టర్ ఆలయ పరిసరాలలో బండరాళ్లను బాంబులతో బ్లాస్ట్ చేస్తుండటంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఆలయ సన్నిధిలో గుట్టలను పగలగొట్టేందుకు కాంట్రాక్టర్ సుమారు రూ.30లక్షల పనులను కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. ఈ బండరాళ్లను ముడి పరికరాలతో పలగొట్టాల్సి ఉండగా తక్కువ ఖర్చుతో అయిపోతుందని బాంబుల మెటీరియల్స్‌ను ఉపయోగిస్తున్నారు. భక్తుల రద్దీ సమయాల్లోనే బాంబులను అమర్చి బండరాళ్ల పగలగొడుతుండటంతో చిన్న చిన్న బండరాళ్లు భక్తుల మీదికి వస్తున్నాయి. స్థానిక ఈఓ కార్యాలయం ముందే జరుగుతున్న ఈ తథాంగాన్ని ఆలయ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంతో భక్తుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందంటూ భక్తులు వాపోతున్నారు.

ఎస్ఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్ఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మెస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ పాఠశాల అనుబంధ సన్‌షైన్ గ్రామర్ పాఠశాలకి ఎటువంటి గుర్తింపు లేకున్నా పాఠశాల నడుపుతున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక అసలు రహస్యం దాగుందన్నారు. ఇప్పటికైనా డీఈఓ, ఏంఈఓ స్పందించి ఎస్ఆర్ పాఠశాల అనుబంధ సన్‌షైన్ గ్రామర్ స్కూల్‌కి ఎటువంటి గుర్తింపు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రోజువారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మడవి గణేష్, జిల్లా కార్యదర్శి సలాం వరుణ్, పాల్గొన్నారు.

మంచి అలవాట్లను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-నార్నూర్

చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక గురువు గజానంద్ మౌలి అన్నారు. మంగళవారం గాదిగూడ మండల కేంద్రంలో అన్నాభావు సాఠే జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించుటకు మద్యానికి బానిసలు కావద్దని సూచించారు. పిల్లలకు మంచి సంస్కారాన్ని అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు సాయంతో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వైస్ ఎంపీపీ యోగేష్ అన్నారు. కార్యక్రమంలో అనిల్ మోటేరావ్, మహారాష్ట్రలోని జివితి నగర ఉపాధ్యక్షుడు అంకుష్ గోతావలే, ఎంపీపీ చంద్రకళ రాజు, జెడ్పీటీసీ గంగుబాయి, సోము, సర్పంచ్ జైవంత్ రావ్, అన్నాభావు సాఠే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉద్ధవ్ కాంబ్లే, ఉపాధ్యక్షుడు సూర్యకాంత్, అన్నాభావు సాఠే అసోసియేషన్ మండల అధ్యక్షుడు శివాజీ కొడేకర్, పండరి గాయక్వాడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జెడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-బోథ్

నియోజకవర్గంలోని బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును బోథ్ జెడ్పీటీసీ డాక్టర్ సంధ్యారాణి రవీంద్రప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన తహసీల్దార్ భవనానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించగా స్పందించిన మంత్రి ఈ విషయానికి సీఎం అంగీకరించారని అన్నారు. రెండు మూడు రోజుల్లో జీఓ జారీ చేయాలనీ సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశామని అన్నారు. బోథ్‌లో గత 45 రోజుల నుంచి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని రిలే నిరాహారదీక్షలు నిరసనలు చేస్తున్నారని విన్నవించగా మంత్రి స్పందిస్తూ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. బోథ్‌లో 100 పడకల ఆస్పత్రిని బోథ్ సివిల్ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గొల్ల, కుర్మలకు అడుగడుగునా మోసం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గొల్ల, కురుమలకు తెలంగాణ ప్రభుత్వం అడుగడుగున మోసం చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ 2018లో గొల్ల, కురుమలకు రెండో విడతలో గొర్రెలు రాని వారికి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి, గొల్ల కురుమలను నట్టెట్టా ముంచిందన్నారు. గొల్ల, కురుమలు గొర్రెలు వస్తాయన్న నమ్మకంతో రూ.5 వడ్డీకి, ఇంట్లో ఉన్న భూములను, పుస్తెలను తాకట్టు పెట్టి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులు కడితే సంవత్సరం గడుస్తున్న గొల్ల, కురుమలకు చేసిన అప్పు రెట్టింపు అయ్యింది కానీ గొర్లను పంపిణీ చేయలేదని అన్నారు. డీడీ రూపంలో కట్టిన డబ్బుకి సంవత్సరం వడ్డీ కలిపి అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిల్కూరి జ్యోతిరెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, స్వామిరెడ్డి, బోయర్ విజయ్, దినేష్ మాటోలియా, సోమ రవి, జోగు రవి, సాయి రమేష్ ఉన్నారు.

ఉర్దూ విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్

నవతెలంగాణ-ఖానాపూర్

ఉర్దూ విద్యార్థులకు టెట్, డీఎస్సీల కోసం బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఖానాపూర్ పట్టణంలోని మంగళవారం హుడా స్కూల్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ఉర్దూ మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా



నవతెలంగాణ-ఖానాపూర్

ఆశ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రేఖ నాయక్ ఇంటి ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు అనేక పని ఒత్తిడి తట్టుకొని నిత్యం సేవలు అందిచటంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు, వచ్చాయని అన్నారు. కనీస వేతనం నిర్ణయించాలని ఆందోళన చేస్తుంటే, నిర్లక్ష్యం వహిస్తూ అందరిని రోడ్ మీద పడేశారని అన్నారు. ఆశా కార్యకర్తలకు వేతనం రూ.18వేలు వచ్చేవరకు పోరాటం ఆపేది లేదని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 5న ఆశ డే సందర్భంగా పీహెచ్‌సీల ముందు ధర్నా, సెప్టెంబర్ 11న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చించి, నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరోనా రిస్క్ అలవెన్స్ తన ఖాతాలో వేసుకుందని ఇప్పటికీ విడుదల చేయడంలేదని అన్నారు. పీఆర్సీ, ఎరియర్స్ ఇవ్వకుండా అందరి కంటె ఎక్కువ వేతనం ఇస్తున్నామని హరీశ్ రావు తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నిర్ణీత వేతనం రూ.10వేలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు గంగామణి, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఖానాపూర్ మండల అధ్యక్షులు స్వాతి, కోశాధికారి కమల, పెంబి మండల అధ్యక్షులు వినోద, కార్యదర్శి మమత, కడెం అధ్యక్షులు జ్యోతి, కార్యదర్శి దేవిక, దస్తూరాబాద్ మండల అధ్యక్షులు అనసూర్య, కార్యదర్శి మాజుల, నాయకులు, త్రివేణి పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-సారంగాపూర్

మత్స్యకారుల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని స్వర్ణ ప్రాజెక్టులో చేప పిల్లలను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి తో కలిసి వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మత్స్య సంపద వృద్ధిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని అన్నారు. స్వర్ణ ప్రాజెక్టులో 17లక్షల 50 వేల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. నిర్మల్ జిల్లాలో చెరువులు ఎక్కువగా ఉన్నాయని ప్రాజెక్టులు కూడా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 70 ఏండ్ల స్వతంత్ర దేశంలో చేపలను చెరువులలో వదిలి వాటికి అమ్ముకోవాలన్న ఆలోచన సీఎం కేసీఆర్ ఒక్కరికే వచ్చిందన్నారు. చేపలు తింటే ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్లు కూడా చెపుతున్నారని చేపలకు చాలా డిమాండ్ ఉందన్నారు. నిర్మల్‌లో మొత్తం 4కోట్ల 75లక్షల చేప పిల్లలు వదులుతున్నట్లు వెల్లడించారు. చేపలు అమ్ముకోడానికి మోపెడ్‌లు, ఫోర్ వీలర్ వాహనాలు, వలలు, మొబైల్ వాహనాలు ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్‌లో రూ.1కోటితో ఫిష్ మార్కెట్, రూ.1కోటితో మత్స్య భవన్ నిర్మించినట్లు తెలిపారు. 32 కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షులు వెంకట్ రామ్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్‌లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, ఎఎంసీ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మెన్ చందు, ఎంపీపీ వైస్ రాధ భుమేష్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవ్‌రావు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు భోజన్న, ఆయా గ్రామాల మత్స్యకారులు, ఆయ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ సరోజ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తాం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని బిర్సాయిపేట్ గ్రామపంచాయతీలోని భూపెట్, రాంనగర్, టవర్‌గూడ, మోతీరంగూడ గ్రామాల్లో గడప గడపకు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో రాగానే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను పెంచుతామని అన్నారు. ఏడాదికి ఒక్కో కార్పొరేషన్‌కు రూ.750 కోట్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. విద్యకే మొదటి ప్రాధాన్యతనిస్తూ ప్రతి మండల కేంద్రంలో ఒక గురుకుల పాఠశాలను నెలకొల్పుతామని అన్నారు. విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందజేస్తామని తెలిపారు. పేదల గురించి, ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. 9 ఏండ్ల పాలనలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాబోయే రోజుల్లో ఈ నియంత పాలనకు ప్రజలే చరమ గీతం పాడుతారని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు సిపెల్లి రాజేష్, యూత్ గ్రామ అధ్యక్షులు షేక్ అఫ్రాజ్ ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి ఉపసర్పంచ్, గ్రామ పటేల్‌లతో పాటు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యూమ్, ఉట్నూర్ మండల పట్టణ అధ్యక్షులు ఇమ్రాన్, సోషల్ మీడియా ఉట్నూర్ మండల కోఆర్డినేటర్ మహ్మద్ మోబిన్, మాజీ సర్పంచ్ భీమన్న, ఉపసర్పంచ్ సిరాజ్, మాజీ సర్పంచ్ చినన్న, నాయకులు మహేందర్, జాకు, ఇమ్రాన్ ఖాన్, గంగాధర్, గంగన్న, మారుతిబాయి, హెత్మబాయి, రవి, కార్యకర్తలు ఉన్నారు.

1న మహాధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-తలమడుగు

సీపీఎస్‌ను రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా యూపీఎస్సీ ఆధ్వర్యంలో సెప్టెంబర్-1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్నామని ఈ మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ.స్వామి అన్నారు. మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పల్లి(బి), పల్లి (కె), నందిగామ, పూనగూడ, ఉమ్రి పాఠశాలల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు ఆశానిపాతంగా ఉన్నటువంటి నూతన పెన్షన్ విధానాన్ని చట్టబద్ధతనిచ్చినటువంటి పీఎఫ్ ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐఆర్‌ని వెంటనే ప్రకటించాలని, పీఆర్సీ కమిషన్ నియమించాలని అన్నారు. బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశ్రమ ఉన్నత పాఠశాల, పూనగూడ ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌దాస్, సీనియర్ నాయకులు కాంతారావు, టీఎస్‌యూటీఎఫ్ తలమడుగు మండల అధ్యక్షులు రాథోడ్ రవీందర్, ఉపాధ్యక్షులు ఎస్.చిన్నయ్య, కార్యదర్శి కే.శంకర్, వివిధ గ్రామాల పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-సారంగాపూర్

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలంలోని చించోలి(బి) మహిళా ప్రాంగణంలో 74 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేకంగా భావించి, రూ.4వేలు వరకు పెన్షన్ ఇవ్వడంతో పాటు ఇలా సకలాంగులతో సమానంగా దివ్యాంగులకు కూడా ప్రత్యేక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలన అధికారి వరుణ్‌రెడ్డి, ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, అడెల్లి దేవస్థాన కమిటీ చైర్మెన్ ఐయిటి చందు, నిర్మల్ పీఏసీఎస్ చైర్మెన్ ధర్మాజీ రాజేందర్, ఆత్మ చైర్మెన్ గంగారెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి, జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి వైపీ రమేష్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్తి సాయన్న, క్రాంతికుమార్ సురేందర్, గంగన్న, ప్రవీణ్ కుమార్, ఐసీడీఎస్, ఐసీపీఎస్, మహిళా శక్తి సిబ్బంది, మహిళా ప్రాంగణ సిబ్బంది పాల్గొన్నారు.



రెగ్యులర్ వైద్య సిబ్బందిని నియమించాలి

నవతెలంగాణ-నార్నూర్

రెగ్యులర్ వైద్య సిబ్బందిని నియమించాలని, మంగళవారం ఝరి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సంజీవ్‌ను ధాబా(కె) గ్రామస్తులు కుంర పైకు పటేల్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలోని ఉన్న ఆరోగ్య ఉపకేంద్రంలో ఇంతవరకు వైద్య సిబ్బందిని నియమనించలేదని, వైద్య సిబ్బందిని నియమించాలని అన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మించి దాదాపు 12 సంవత్సరాలు కావస్తున్నా, ఇంత వరకు రెగ్యులర్‌గా డ్యూటీ చేసే వైద్యులు కరువైయ్యారని అన్నారు. రోజు రోజుకు కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయని, తప్పనిసరిగా గ్రామంలోని ఉపకేంద్రంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లను నియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ పెద్దలు సోయం ఆనంద్‌రావ్, యూత్ సభ్యులు సోయం మానిక్‌రావ్, మెస్రం గోవింద్, సురేష్, ఇస్రు, మారుతీ, తుకారాం, దినేష్, అంకుష్ ఉన్నారు.

కుష్టువ్యాధి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- కుష్టువ్యాధి రాష్ట్ర పరిశీలకులు డా.ప్రదీప్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

కుష్టువ్యాధి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి పీహెచ్‌సీ పరిధిలోని ఆయా గ్రామాల్లో పర్యటించారు. కుష్టువ్యాధిగ్రస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఆయన వెంట జిల్లా లెప్రసీ అధికారి డా.శ్రీకాంత్, అంకోలి వైద్యాధికారి డా.రాహుల్ గడపాలే, డీపీఎంలు సిడం వామన్‌రావు, మధు సుధన్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్లు ఆడే సురేష్, కొడప యశోధ, ల్యాబ్ టెక్నీషిన్ మడావి శ్రీనివాస్, ఆరోగ్యకార్యకర్తలు పవర్ ప్రేమ్ సింగ్, ఏఎన్ఎంలు శ్రీదేవి, లలిత, తారా, సంగీత, హిందుబాయి, ఈశ్వరిదేవి, సిబ్బంది గంగామణి, ద్రుపదా, తిరుమల పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత బృందాల ఆటపాటలు



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలంటూ కళాజాత బృందాలు ఆటపాటలతో చుట్టుపక్కల గ్రామస్తులను ఆకట్టుకుంటున్నారు. మండల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం కళాజాత బృందాల ద్వారా కార్యక్రమాలు చేపట్టారు. నూతనంగా మండలం ఏర్పాటు చేసినట్లయితే వివిధ గ్రామాల ప్రజలకు వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వారికి సౌకర్యాలు కలుగుతాయని కార్యక్రమాల ద్వారా తెలియజేశారు. ప్రభుత్వ పాలన ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. ప్రతి గ్రామ పంచాయతీలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. చర్లపల్లె, నందంగామ, బరంపూర్ గ్రామాల్లో జానపద పాటలు పాడుతూ ఆయా పల్లె ప్రజలను ఆకట్టుకున్నారు. బరంపూర్ మండల సాధన సమితి నాయకులు బొల్లారం బాబన్న, వెంకట్ రెడ్డి, యు.సాగర్ గౌడ్, కళాబృందం సభ్యులు ఎడ్ల ఆశన్న, భువనగిరి పెద్ద అశోక్, ముక్కెర దత్తు, చిన్న అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నార్నూర్

మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలలో క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జామడ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని జి.అంజలి పరుగు పందెంలో అండర్-16 విభాగంలో హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో గెలుపొందడంతో ఉపాధ్యాయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ గురించి, విద్యార్థినులకు ఆటల ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ నెహ్రూ, వివరించారు. ఇందులో పీడీ విశ్వనాథ్ ఉపాధ్యాయులు, హరిచంద్, మల్కు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-దిలావర్‌పూర్

కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలంలోని బామ్ని(బి) గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన నార్వాడే గణేష్ భార్య నార్వాడే ప్రతిభ(27) ఆత్మహత్యకు పాల్పడింది.వచ్చింది. మృతురాలు గత సంవత్సరం నుంచి కడుపు నొప్పితో బాధపడుతుంది. 6 నెలల కిందట రొమ్ము ఆపరేషన్ కూడా జరిగింది. ఆమెకు కడుపు నొప్పి తీవ్రం కావడంతో నొప్పి బరించలేక మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో సోమవారం రోజున మధ్యాహ్నం పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భైంసా పట్టణంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కొరకు మంగళవారం నిజామాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించిందని తండ్రి సూర్యవంశీ పాండురంగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

హామీలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అల్లూరి రాజారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు నిర్మాణానికి ఖాళీ స్థలం ఉన్న పేదవారికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.5నుంచి రూ. 6లక్షల ఇవ్వాలని అన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్‌లు పంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని అన్నారు. నిరుద్యోగ భృతి రూ.3016 ఇవ్వాలి నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీకి వడ్డీతో సహా పూర్తిస్థాయిలో అందరికీ చెల్లించాలని అన్నారు. పంట బీమాను ప్రవేశపెట్టి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని, ధరణిలో ఉన్న లోపాలను సరిచేసి భూ సమస్యలతో రైతులు ఇబ్బంది పడకుండా సులభరతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎండీ రఫీక్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాను రాజేశ్వర్ రావు, జిల్లా నాయకులు షేక్ అహ్మద్, అల్లూరి సంతోష్‌రెడ్డి, తుమ్మల చంద్రయ్య, నీరేటి పెంటన్న, మామిళ్ల బుచ్చన్న పాల్గొన్నారు.

బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



పట్టణంలో అమరవాడి కాలనీకి చెందని మనోజ్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బాల్క ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనోజ్ భార్యకు ఆసరా పెన్షన్, కుమారుని చదువుకు తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ జిలకర మహేష్, స్థానిక యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనానికి రూ.10 లక్షలు మంజూరు

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్టు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కనక యాదవరావు తెలిపారు. మంగళవారం వాంకిడికి వచ్చిన ఆయన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రకాల పుస్తకాలను సమకూర్చుతానని, మండలంలోని యువత పోటీ పరీక్షలకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. వారికి అవసరమయ్యే మెటీరియల్‌ను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్ కుమార్, ఉప సర్పంచ్ పవన్ సాయి, సరండి సర్పంచ్ కమలాకర్, బంబారా మాజీ ఎంపీటీసీ వినోద్, జిల్లా ఎస్టీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు అశోక్, యువజన సంఘం అధ్యక్షుడు రాకేష్, బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు రెండో ఏఎన్ఎంల వినతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వైద్య రంగంలో ఏండ్లుగా సేవలు అందిస్తున్న రెండో ఏఎన్ఎంలు రెగ్యులర్ చేయాలని చేస్తున్న దీక్షకు మంగళవారం టీడీపీ, ఎఐటీయూసీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఏఎన్ఎంలు తమ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏఎన్ఎంలను గుర్తించడం లేదని, ప్రతిపక్షాలు తమకు మద్దతు ఇచ్చి సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లెల సహకారం అందించాలని కోరారు. ఏఎన్ఎంల కృషికి ప్రాధాన్యత ఇవ్వకుండా కొత్త నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. దాన్ని రద్దు చేయడంతో పాటు రెండో ఏఎన్ఎంలను తిరిగి విధుల్లోకి తీసుకుంటూ క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఏఎన్ఎంల యూనియన్ రాష్ట్ర నాయకురాలు వసంత, జిల్లా అధ్యక్షురాలు సంతోషి, ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, ఉపాధ్యక్షురాలు రజిని, భాగ్య, ప్రచార కార్యదర్శులు భూదేవి, ప్రమీల, కోశాధికారి సునీత, నాయకురాళ్లు తిరుమల, సునీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరు చేయాలి



నవతెలంగాణ-జన్నారం

డంపింగ్ యార్డులలో తడి, పొడి చెత్త వేరు చేయాలని మంచిర్యాల డీపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్, సింగరాయపేట, చింతలపల్లి, ధర్మారం, కవ్వాల్ హాస్టల్ తండా గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో ఉన్న పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు శ్మశాన వాటికలను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసి, మిగతా చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలని కార్యదర్శి, సర్పంచులకు సూచించారు. రోడ్లు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆయా గ్రామాల్లో ఉన్న కార్యదర్శులు ఉదయం 8 గంటల నుంచి విధులకు హాజరు కావాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి నిర్వహణ బాగుందని అభినందించారు. అనంతరం గ్రామంలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రమేష్, జన్నారం సర్పంచుల సంఘం అధ్యక్షుడు జాడి గంగాధర్, కార్యదర్శి లావణ్య, వార్డు సభ్యులు చంద్రయ్య, వెంకట్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ఉన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-వాంకిడి



ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బంబారా గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. బంబారా గ్రామానికి చెందిన అగరపు శంకర్(32) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వ్యాపారం కోసం బ్యాంకులో, ప్రయివేటు వ్యక్తుల నుంచి లక్షల్లో అప్పు తీసుకున్నాడు. పెట్టిన వ్యాపారంలో నష్టాలు రావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామ శివారులోని గోండ్‌కొటారకు వెళ్లే రహదారిలో ఒక షెడ్డులో మంగళవారం ఉరేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య సరిత, ఇద్దరు కుమారులు అభిషేక్, అవినీత్ ఉన్నారు. తండ్రి చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు లేదా..?



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

నేటి ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు లేదాని బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ ప్రశ్నించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు పట్టణంలోని స్థానిక అంగడిబజార్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అర్హులైన దళితులకు దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడంతో స్థానిక పట్టణ ఎస్సై అశోక్ పర్మిషన్ లేదంటూ పలువురు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తోందని కనీసం ప్రతిపక్షాలు నిరసన తెలిపే స్వేచ్ఛ లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం దళితుల ఓట్లను వాడుకుంటూ ఎలక్షన్‌ల కోసం దళితబంధు పథకాన్ని అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఠాకూర్ ధన్‌సింగ్, జిల్లా నాయకులు ముద్దసాని శ్రీనివాస్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ జంగపెల్లి మల్లయ్య, వైద్య శ్రీనివాస్, కార్యదర్శి కందికట్ల వెంకటేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు సంతోష్ రామ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు వీరమల్ల పాల రాజయ్య పాల్గొన్నారు.

ఆదివాసీ మొదటి తరం నాయకుడు కొట్నాక్ భీమ్‌రావు

- ఆసిఫాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదివాసీ మొదటి తరం నాయుడు కొట్నాక భీంరావ్ అని జెడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మీ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ పార్క్‌లో కొట్నాక భీమ్‌రావు 23వ వర్ధంతి వేడుకలను భర్త సోనేరావు, చెల్లెల్లు కాంగ్రెస్ నాయకురాలు మర్సుకొల సరస్వతి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నాన్న కొట్నాక భీమ్‌రావు స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో కొనసాగుతున్నాని తెలిపారు. ఆదివాసీ జాతి మొదటితరం రాజకీయ నాయకుడు ఆదివాసీ జాతిపిత, తన జాతి వెలుగు కోసం నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఆయన పని చేశారని గుర్తు చేశారు. ప్రజలకు అనేక సేవలు అందించి మన్ననలు పొందారని అన్నారు. ఆదివాసీ జాతి సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ, అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఆదివాసుల్లో తొలి సారి రెండుసార్లు గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కనక యాదవ రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి రమాదేవి, జీసీడీఓ శకుంతల, జెడ్పీటీసీలు కోవ అరుణ, నాగేశ్వరరావు, సంతోష్, అజయ్, ధృపదబాయి, ఎంపీపీలు మల్లికార్జున్, సౌందర్య, సింగిల్ విండో చైర్మెన్ అలీబిన్ అహ్మద్, సర్పంచులు భీమేష్, శ్రీనివాస్, బాబురావు, విమల కిష్టయ్య, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేట, సిరిసిల్లలకు దీటుగా అభివృద్ధి చేస్తా..

- ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్



నవతెలంగాణ-జన్నారం

ప్రజలు ఆశీర్వాదించి, గెలిపిస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని సిద్దిపేట, సిరిసిల్లాలకు ధీటుగా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతోనే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని తెలిపారు. జన్నారాన్ని మున్సిపాలిటీ చేయడానికి కృషి చేస్తానని అన్నారు. జన్నారం పట్టణాన్ని టూరిస్ట్ హబ్‌గా మార్చి తెలంగాణ రాష్ట్రంలోనే, ఉత్తమ మండలంగా అభివృద్ధి చేసేల తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, సిరికొండ మండలాల్లో సోయాబీన్, టమాటా ఎక్కువ పండిస్తారని, అక్కడ సోయాబీన్, టమాటా సాస్ ఫ్యాక్టరీలను ఏర్పాటుకు కంపెనీలను స్వాగతిస్తామన్నారు. మండలాల్లో ఎలాంటి వనరులు ఉన్నాయో పూర్తిస్థాయిలో సమీక్ష జరిపి ఆ వనరులకు అనుగుణంగా అక్కడ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి భూక్యా జాన్సన్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇందన్‌పల్లి గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు పైడిపల్లి రవీందర్‌రావు, తెలంగాణ డెయిరీ మాజీ చైర్మెన్ లోక భూమారెడ్డి, జన్నారం ఎంపీపీ మాదాడి సరోజన రవీంద్రా రావు, జెడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, కడెం ఎంపీపీ అలెగ్జాండర్, జన్నారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్దన్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల వైద్యారోగ్య సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని సోమవారం రాత్రి కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర పట్టణాల పరిధిలో దాదాపుగా 10వేల వరకు రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు తెలిపారు. వీరికి ఎంప్యానెల్డ్ ఆస్పత్రుల ద్వారా ఉచిత, అపరిమిత వైద్య సదూపాయాలు అందించాలని అన్నారు. అదేవిధంగా మెడికల్ కార్డు హోల్డర్‌లకు కేటాయించిన సీపీఆర్ఎంఎస్ (కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్డ్ మెడికేర్ స్కీం) ఫండ్ నుంచి నిమ్స్ ఆస్పత్రి చార్జీలను రికవరీ చేయకుండా సింగరేణి ఆస్పత్రులలో ఉచితంగా వైద్య సేవలు అందించాలని కోరారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకు స్థానికంగా మందుల పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. అత్యవసర సమయాల్లో ఎంప్యానెల్డ్ ఆస్పత్రుల్లో చికిత్స పొందినంతరం అందజేసిన మెడికల్ బిల్లుల క్లియరెన్స్‌లో పదవీ విరమణ పొందిన వర్తించే కాంట్రీబ్యూటరీ పోస్ట్ రిటైర్డ్ మెడికేర్ స్కీం ప్రకారం 45 రోజుల్లో అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రిటైర్డ్ కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి సీఎం కేసీఆర్‌కు లేఖ రాసినట్టు వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆళవందార్ వేణుమాధవ్, కేవీ లక్ష్మణాచార్యులు, చెట్టి రాములుగౌడ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జీ భానుగౌడ్ ఉన్నారు.

మూడోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా..

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



నవతెలంగాణ-తాండూర్

మూడోసారి ఆదరిస్తే బెల్లంపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం తాండూరు మండలంలో బోయపల్లి ద్వారకాపూర్, నీలాయపల్లి, కొత్త గ్రామపంచాయతీ భవనాలకు భూమిపూజ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల కాలంలో బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని తెలిపారు. మూడవసారి ప్రజలు ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను బలోపేతం చేసి ప్రగతి సాధించే దిశగా ఆలోచనలు చేస్తుందన్నారు. నిరుపేదల కోసం కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్, దళితబంధు పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారికి రుణాలను అందిస్తుందన్నారు. రైతుల కోసం రైతు బీమా, రైతుబంధు పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. పంచాయతీ స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. స్థానికుడిగా, ఎంపీటీసీగా, ఎంపీపీగా, జెడ్పీటీసీగా ఎమ్మెల్యేగా బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసల ప్రణయ్ కుమార్, జెడ్పీటీసీ బానయ్య, తహసీల్దార్ మాధవి, ద్వారకాపూర్ సర్పంచ్ శారద, బోయపల్లి సర్పంచ్ బీమా సరిత, ఎంపీటీసీ, ఆలయ కమిటీ చైర్మెన్ మాసాడి శ్రీదేవి, సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మీసేవా నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నస్పూర్



రాష్ట్రంలో మీసేవా నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ మీసేవ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ సేవల్లో తొలగించిన పహానీలను పునరుద్ధరించాలని అన్నారు. కమీషన్లు పెంచాలని, ఏఎంసీ పూర్తిగా తొలగించాలని, మీసేవ కేంద్రాలకు ఉచిత విద్యుత్, ఇంటర్నెట్ సేవలు కల్పించాలని కోరారు. దీనితో పాటు ప్రతి ఒక్క మీసేవ నిర్వహకుల కుటుంబానికి ఆరోగ్యబీమా అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మీసేవ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, సభ్యులు సాయిని తిరుపతి, జంగేటి రవీందర్, కాంపెల్లి శ్రావణ్ కుమార్, భుక్య నరేందర్, సామల ప్రసాద్, రాంపెల్లి సతీష్, రాగి రమేష్, శ్రీనివాస్, క్యాతం గణేష్, డి.రవీందర్, జె.శ్యామ్ బాబు, చంద్రశేఖర్, ప్రవీణ్ కుమార్, సీహెచ్ సంపత్ కుమార్, శ్రీనివాస్, భిక్షపతి, రామకృష్ణ, సంతోష్ ఉన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలి



వేమనపల్లి

నవతెలంగాణ-వేమనపల్లి

సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో సైబర్ మోసాలు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయని, దీనిపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని చెన్నూర్ సీఐ విద్యాసాగర్ అన్నారు. వేమనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మీ భద్రత - మా బాధ్యత కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత చట్టాలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు విద్యార్థినుల నడవడికలను గమనించాలన్నారు. విద్యార్థినులు సోషల్ మీడియాలో వారి వ్యక్తిగత సమాచారం షేర్ చేయడంతో అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. మహిళాల భద్రత కోసమే షీటీంలు 24 గంటలు పని చేస్తున్నాయని తెలిపారు. అనంతరం రాఖీ పౌర్ణమి సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థినులు పోలీస్ అధికారులకు రాఖి కట్టారు. ఇందులో ఎస్సై సుబ్బారావ్, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

తాండూర్ : విద్యార్థి దశ నుంచే మహిళలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తాండూరు సీఐ శ్రీనివాస్‌రావు సూచించారు. మంగళవారం తాండూర్ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, పోలీస్ బాధ్యత విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం రాజ్యాంగంలో అనేక చట్టాలున్నాయని వాటి గురించి తెలుసుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్లు, సాధికారత, హక్కులు, హిందూ వివాహ చట్టం వంటి విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళల రక్షణ కోసం షీటీలు అనునిత్యం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడే వారికి జరిమానాలతో పాటు జైలు శిక్ష అమలులో ఉందన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా విద్యార్థులు, యువత జాగ్రత్త పడాలని అన్నారు. మహిళలు, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం రక్షా బంధన్ సందర్భంగా విద్యార్థినులు సీఐ, ఎస్సైలకు, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



తాండూర్

జగ్జీవన్‌రాం భవనానికి నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలో మాజీ ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్‌రాం భవనానికి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ తుకారాం కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కును కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే జగ్జీవన్‌రాం భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారని సర్పంచ్ తుకారాం తెలిపారు. ఆయనతో పాటు సిద్దార్థ యూత్ సభ్యుడు జైపాల్ ఉన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

నవతెలంగాణ-సిరికొండ

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆర్బీఎస్‌కే వైద్యుడు నరేష్ అన్నారు. మంగళవారం మండలంలోని రిమ్మ గ్రామ ఆశ్రమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతుల ద్వారానే రోగాలు ప్రబలుతాయని చేతులను ఎప్పటికప్పుడు కడుక్కోవాలని సూచించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణవేణి, అరుణ్, రోజా తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో పల్లె చిత్రాల ప్రదర్శన

నవ తెలంగాణ-తాంసి

మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన కార్నెవార్ స్వామి చిత్రీకరించిన మూడు లఘు చిత్రాలు రవీంద్ర భారతి పొడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో ప్రదర్శించడానికి ఎంపికైనట్లు భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ తెలిపారు. సెప్టెంబర్ నెలలో నాలుగు శనివారాలు నిర్వహించే కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నుండి ఎంపికైన 35 లఘు చిత్రాలను ప్రదర్శిస్తారు. తమ ఊరి లఘు చిత్రాలు ఎంపిక కావడం పట్ల హస్నాపూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

నవతెలంగాణ -వేమనపల్లి

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు రూరల్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. నీల్వాయి మండలంలోని ముక్కిడి గూడెం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. సరైన పత్రాలు లేనటువంటి 23 బైకులు, 03 ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రామగుండం కమీషనర్ రెమా రాజేశ్వరి, జైపూర్ ఏసీపీ మోహన్ ఆదేశాల మేరకు ప్రజల రక్షణకేనని, ప్రజలకు పోలీసులు భద్రత, భరోసా కల్పించడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. గ్రామాలు, కాలనీల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువకులు ఆన్‌లైన్ మోసాలకు బలవుతున్నారని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని యువతకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు సరైన ధ్రువపత్రాలతో పాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, వ్యాపార సముదాయాల వద్ద, చౌరస్తాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత గుట్కా, జూదం, నాటుసారా, గంజాయి లాంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. పోలీసు కేసు నమోదు అయితే ప్రయివేట్ ఉద్యోగాలు కూడా రాలేని పరిస్థితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నీల్వాయి ఎస్సై సుబ్బారావు, కోటపల్లి ఎస్సై సురేష్, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

8వ రోజు పల్లెపల్లెకు పాదయాత్ర

తాండూర్ : ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో కాంగ్రెస్ ముందుంటుందని నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆశావాహ అభ్యర్థి నాతరి స్వామి అన్నారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి 8వ రోజు పల్లెపల్లెకు కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో భాగంగా మంగళవారం రవీంద్రనగర్ నుండి ఇప్పగూడెం, మోతుగూడెం, చిన్నబూద, కాశిరెడ్డిపల్లె, బూదాకాలన్‌లో పాదయాత్ర చేశారు. ఇటీవల మరణించిన మోతుగూడెం గ్రామ నివాసి రామగిరి రాయమల్లు కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రోడ్డ శారద, బెల్లంపల్లి మండల నాయకులు బాకం మల్లేష్, డిసిసి ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు బండి ప్రభాకర్, సీనియర్ నాయకులు కంకటి శ్రీనివాస్, రోడ్డ శ్యామ్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో చోరీ

కాగజ్‌నగర్ : కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్‌పంపులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ప్రైవేట్ ఉద్యోగి అనిల్‌కుమార్ అదే ఏరియాలో వేరే ఇంట్లో నివాసముంటున్నాడు. ఇతని ఇల్లు గత కొంత కాలంగా తాళం వేసి ఉండడంతో గమనించిన దొంగలు ఆ ఇంటి తాళం పగులకొట్టి రెండు బీరువాలలో ఉన్న రూ. 50 వేలను దొంగిలించారు. మంగళవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో చోరీ విషయం వెలుగులోకి వచ్చింది. దొంగలు వేలిముద్రల ఆనవాళ్లు తెలియకుండా గ్లౌజ్‌లు ధరించి మరీ చోరీకి పాల్పడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలి



నవతెలంగాణ - హాజీపూర్

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆశా యూనియన్(సీఐటీయు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఆశాల సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ సర్వే అయిన ఆశాలతో చేయించుకుంటుందని పేర్కొన్నారు. పారితోషకం పేరుతో పని భారం మోపుతూ ఆశాలను శ్రమ దోపిడీకి గురిచేస్తుందన్నారు. పెండింగ్ పీఆర్‌సీ, ఎండిఎ, లెప్రసీ, ట్రైనింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపుల ఆపాలని, టార్గెట్ల పేరుతో ఆశాలను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రూ.25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శోభ, రాజేశ్వరి, సునీత, పద్మ పాల్గొన్నారు.

విద్యార్థులు మాతృభాషను అభ్యసించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా 'తెలుగు భాషా దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగ్రామ్ అంతర్వేది మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం డిగ్రీ వరకు విద్యార్థులు తమ మాతృభాషను అభ్యసించాల్సి ఉందన్నారు. ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో 29ఆగస్టును 'తెలుగు భాషా దివస్'గా ప్రకటించడం హర్షదాయకమన్నారు. అనంతరం ఉపన్యాస పోటీలో విజేతలుగా నిలిచిన అమృత, సుమలతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు సంతోష్ కుమార్, కపిల్, శ్రీనివాస్, రఘునాథ్, ప్రతాప్‌సింగ్, కె.రమేశ్, విజయ్ కుమార్, నర్సింగరావు, నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ట్స్‌అండ్‌కామర్స్ కళాశాలలో..

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా, క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగం అధిపతి రేఖ, లెక్చరర్ నరేష్ తెలుగు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. తర్వాత తెలుగు భాషకు కృషి చేస్తున్న ఆధ్యాపకురాలు రేఖను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ జలగం అనిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ, అధికారిక భాష అయిన తెలుగును ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. అదేవిధంగా శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి విద్యార్థులు క్రీడలు ఆడాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్‌కుమార్, ముజీబ్, చంద్రకాంత్, కోటయ్య, సంతోషిని, నజీమా, కిరణ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల రక్షణ పోలీసుల బాధ్యత



నవతెలంగాణ-నస్పూర్

మహిళల రక్షణ పోలీసుల బాధ్యత అని శ్రీరాంపూర్ సీఐ రమేష్ బాబు అన్నారు. ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో కేరళ మోడల్ స్కూల్ విద్యార్థినులకు షీటీమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థినులకు పలు సలహాలు, సూచనలు చేశారు. మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యలు, ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై వివరించారు. ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను, షీటీమ్ ఆశ్రయించాలని, నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో గుర్తుతెలియని వారితో చాటింగ్ చేయవద్దని, ఇతరులు పెట్టే మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. సైబర్ నేరాలపై అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీసులకు విద్యార్థినిలు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతూ రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్‌పై ఎస్ఐ గంగారాం అవగాహన కల్పించారు. ధర్మారావుపేట హైస్కూల్‌లో దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీస్ అధికారులకు రాఖీలు కట్టారు. మహిళల రక్షణ, భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్ఐలు వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగమల్లయ్య, హైస్కూల్ హెడ్ మాస్టర్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాండూర్



మండలంలోని గంపలపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తాల్లపల్లి రుతిష్‌కు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంగళవారం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన రుతీష్ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో విషయాన్ని మార్కెట్ డైరెక్టర్ సంతోష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థి వైద్య విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ముందు ముందు రితీష్ వైద్య విద్యకు అయ్యే ఖర్చులు తానే భరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

దైనొందిన జీవితంలో క్రీడలకు సమయం కేటాయించాలి

- మంచిర్యాల, ఆసిఫాబాద్‌లలో జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్లు బదావత్ సంతోష్, బోర్కడే హేమంత్



నవతెలంగాణ-నస్పూర్

ప్రజలు తమ దైనొందిన జీవితంలో క్రీడలకు, వ్యాయామానికి కచ్చితంగా కొంత సమయం కేటాయించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించవచ్చని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా క్రీడా, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డీఎస్‌డీఓ శ్రీకాంత్‌రెడ్డి, డీఆర్‌డీఓ బి.శేషాద్రితో కలిసి హాజరయ్యారు. మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలతో, వ్యాయామంతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. కలిసికట్టుగా పని చేయడం అలవడుతుందని, ఓటమి నుండి గెలుపు వైపుగా ఎలా సాగాలో తెలుస్తుందని, మానసిక రుగ్మతల నుండి బయటకు తీసుకువస్తుందని తెలిపారు. ప్రజల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు, యువత తమ నిత్య జీవితంలో కచ్చితంగా క్రీడలకు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని, రాష్ట్ర క్రీడల ప్రాధికార సంస్థ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని, క్రీడలలో రాణించడం వల్ల ఉన్నత విద్య, ఉద్యోగాలలో అవకాశం లభిస్తుందని తెలిపారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫారం-6 ద్వారా తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని, ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకొని సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ట్రినిటి ఉన్నత పాఠశాల ప్రతినిధి బిజు, స్పోర్ట్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : క్రీడలు మానసిక శారీరక అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని కలెక్టర్ బోర్కడే హేమంత్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని యువజన క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ జిల్లా అధికారిని రమాదేవి ఆధ్వర్యంలో జనకాపూర్ నుండి కుమురం భీం భవన్ వరకు నిర్వహించిన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం భీం భవన్‌లో ఏర్పాటు చేసిన ఛలో మైదాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక అభివృద్ధికి దోహదపడతాయన్నారు. ప్రతిరోజు గంటపాటు క్రీడల్లో పాల్గొంటే ఎటువంటి వ్యాధులు దరిచేరవన్నారు. ధ్యాన్‌చంద్ క్రీడల్లో దేశాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని, ప్రతి క్రీడాకారునికి ఆయన ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. జిల్లా యువత క్రీడల్లో రాణించాలని అభిలాషించారు. అనంతరం క్రీడాకారులతో క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా నుండి జాతీయ స్థాయిలో రాణించిన 23 మంది క్రీడాకారులను, అసోసియేషన్ సభ్యులను, వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డిఎస్పి శ్రీనివాస్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, ఎస్ఎఫ్‌జి సెక్రెటరీ సాంబశివరావు, గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి, కాగజ్‌నగర్ ఏటీడీఓ కమర్ హుస్సేన్, పెటా ప్రెసిడెంట్ నరేందర్, క్రీడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, జిసిడిఓ శకుంతల, ఏసిఎంఓ ఉద్ధవ్, పీడీలు సిహెచ్ మధుసూదన్, జయశ్రీ, శిక్షకులు విద్యాసాగర్, అరవింద్, తిరుమల్, రవి, పీఈటీలు లక్ష్మణ్, నాగరాణి, శారద, మంగవతి, రాజమల్లు, పరమశివ, సువర్ణ, రాకేష్, సారంగపాణి, యాదగిరి, లక్ష్మి పాల్గొన్నారు.



లింగాపూర్ మద్యం షాపుకు ఒక్కటే దరఖాస్తు

- పూర్తయిన మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో మొత్తం 32 మద్యం దుకాణాలకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించగా 27 మద్యం దుకాణాలకు పోటీ ఎక్కువగా ఉండగా 5మద్యం దుకాణాలకు దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 21న జరిగిన టెండర్ల ప్రక్రియలో వాటిని పక్కన పెట్టారు. ఆశావాహుల నుండి మళ్లీ దరఖాస్తులు ఆహ్వానించగా రెబ్బెన, గోలేటి, కర్జెల్లి, సిర్పూర్-యు మద్యం దుకాణాలకు దరఖాస్తులు వచ్చినప్పటికీ లింగాపూర్ మద్యం దుకాణానికి ఒకటే దరఖాస్తు వచ్చింది. కలెక్టర్ బోర్కడే హేమంత్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్ కార్యాలయంలో లక్కీ డ్రా ప్రక్రియ నిర్వహించారు. వీటిలో నాలుగింటికి లక్కీడ్రా నిర్వహించి అదృష్టవంతులను ఎంపిక చేయగా లింగాపూర్‌కు సంబంధించి ఒకే దరఖాస్తు రావడంతో ఎక్సైజ్ రాష్ట్ర కమిషనర్ సలహా స్వీకరించారు. ఆదివాసి ప్రాంతాలు కావడం జనాభా తక్కువగా ఉండడంతో మద్యం అమ్మకాలు ఆ ప్రాంతంలో అనుకున్నంతగా సాగడం లేదు. దీంతో దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడంతో దరఖాస్తు వచ్చిన వ్యక్తికే దుకాణం కేటాయించడానికి ఎక్సైజ్ శాఖ నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో జిల్లాలోని 32 మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. డిసెంబర్ 1 నుండి ప్రస్తుతం దుకాణాలు పొందిన యజమానులు వాటిని నడపాల్సి ఉంటుంది. 2025 నవంబర్ 30 వరకు ఒప్పందం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మోసిన్ అలీ, సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.





మిగిలిన మద్య షాపులకు లక్కీడ్రా పూర్తి

ఆదిలాబాద్‌టౌన్ : జిల్లాలో మద్యం దుకాణాల లక్కీ డ్రా ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నూతన మద్యం పాలసీ 2023-25కు లాటరీ పద్ధతిలో మిగిలిన 9 మద్యం దుకాణాలకు కలెక్టర్ రాహుల్‌రాజ్ సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొత్తం 40 షాపులకు ఈ నెల 21న 31షాపులకు లాటరీ పద్ధతిలో ఎంపిక పూర్తి కాగా, మిగిలిన 9 షాపులకు 10 లోపు దరఖాస్తులు రావడంతో వాయిదా వేశమన్నారు. ఆ తొమ్మిది షాపులకు రీ నోటిఫికేషన్ వేశక 117 దరఖాస్తులు వచ్చాయని, కలెక్టర్ సమక్షంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశామని తెలిపారు. షాపులు దక్కించుకున్నవారు డిసెంబర్ 1 నుండి మద్యం షాపులు ప్రారంభించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అబ్కారీ శాఖ సిఐ శ్రీనివాస్, సిబ్బంది, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

- ఉదయమే బీజేపీ నాయకుల అరెస్ట్
- బీజేపీ నాయకుల వైఖరిని నిరసిస్తూ దళితబంధు లబ్దిదారులతో బీఆర్ఎస్ ర్యాలీ
- పోలీసులు అడ్డుకున్నా ర్యాలీగా బయల్దేరిన హరీష్‌బాబు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

దళితబంధు పంపిణీలో జరిగిన అవకతవకలపై మంగళవారం బీజేపీ పిలుపిచ్చిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. దీనితో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇటు బీజేపీ నేతలు, అటు బీఆర్ఎస్ నేతలు పోటాపోటీగా సోషల్ మీడియాలో విమర్శలు చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సిర్పూరు నియోజకవర్గంలో దళిత బంధు పథకాన్ని ఎమ్మెల్యే తన అనుచరులకే ఇప్పించి అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ బీజేపీ నేత పాల్వాయి హరీష్‌బాబు మంగళవారం క్యాంప్ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. దీనితో ఉదయమే పోలీసులు బీజేపీ నేతల ఇళ్లకు వెళ్లి అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. పాల్వాయి హరీష్‌బాబును హౌజ్ అరెస్ట్ చేశారు. అయినా కార్యకర్తలు హరీష్‌బాబు ఇంటికి వెళ్లడంతో వారంతా అక్కడ గుమికూడారు. అదే సమయంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దళితబంధు లబ్దిదారులతో అధికారపార్టీ నేతలు మాట్లాడించి అక్రమాలపై మాట్లాడుదామని, చౌరస్తాకు రమ్మని సోషల్ మీడియాలో సవాల్ విసిరారు. దీనిని సవాల్‌గా తీసుకున్న హరీష్‌బాబు తన కార్యకర్తలతో పోలీసులను తోసుకుంటూ ర్యాలీగా బయల్దేరారు. టౌన్ సీఐ బుద్దె స్వామి, ఈజ్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్, టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్, గంగన్న ఆధ్వర్యంలో పోలీసులు అతన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినా ఆగకుండా పోలీసు స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చారు. అధికారపార్టీ నేతలు సవాల్ చేసినందున తాము అక్కడికి వెళుతామని, దళితబంధు అక్రమాలను నిరూపిస్తామని, తమను పోలీసులు ఆపవద్దని హరీష్‌బాబు పోలీసులను కోరాడు. అయినా పోలీసు స్టేషన్ వద్ద హరీష్‌బాబును బలవంతంగా ఎత్తుకొని స్టేషన్‌లోకి తీసుకువెళ్లారు. అనంతరం బీఆర్ఎస్ నేతలు కూడా దళితబంధు లబ్దిదారులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి బీజేపీకి, హరీష్‌బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఇది నిరంకుశ పాలన : పాల్వాయి హరీష్‌బాబు

పోలీసు స్టేషన్‌లో పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం చలాయిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో దళితబంధు పంపిణీలో అక్రమాలు జరిగాయని, ఎమ్మెల్యే తన అనుచరులకు, డబ్బులు ఉన్నవారికే లబ్ది చేకూర్చాడని అన్నారు. దీనిని తాము నిరూపించేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. దళితులకు తాను వ్యతిరేకమని బీఆర్ఎస్ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. అర్హులైన దళితులకు ఈ పథకాన్ని వర్తింపచేస్తే వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, నాయకులు కొంగ సత్యనారాయణ, ఈర్ల విశ్వేశ్వర్‌రావు, తాళ్ల రామయ్య, ధోతుల శ్రీనివాస్, ఉమ్మెర బాలకృష్ణయాదవ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల అవగాహన ఉండాలి

- జూనియర్ సివిల్ జడ్జి పి రవి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యార్థులు విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, సిర్పూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పి రవి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపర్చిన వివిధ అంశాల పట్ల పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరు చట్ట పరిధిలో ఉంటూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉపయోగించుకోవాలని సూచించారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులు కిషోర్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కళాశాలలోని గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్లు, పుస్తకాలను కిషోర్‌కుమార్ అందించారు. ఇటీవల పీజీ ప్రవేశపరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జూనియర్ సివిల్ జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి లక్ష్మినరసింహం, బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి జి గణపతి, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ పి సతీష్‌కుమార్, లోక్ అదాలత్ సభ్యులు జి కళ్యాణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీసేవా నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మీ సేవా నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి, డీఏటీ ప్రమోద్‌లకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మీ సేవాలో తొలగించిన పహానీలను పునరుద్ధరించి కమిషన్ పెంచాలని కోరారు. ఏఎంసీ పేమెంట్ తొలగించాలని, మీ సేవా కేంద్రాలకు ఉచిత విద్యుత్, ఇంటర్‌నెట్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రతీ ఒక్క మీ సేవా నిర్వాహకునికి ఆరోగ్య భీమా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీ సేవా జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు టి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు కె రాము, కార్యదర్శి జీషాన్ జుబేర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ బోర్కడే హేమంత్‌కు, అదనపు కలెక్టర్ దీపక్ తివారికి బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళలకు కలెక్టర్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో..

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్‌లో నిర్వహించిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో షీటీం సభ్యులు విద్యార్థులకు, నాయకులకు రాఖీ కట్టి దాని ప్రాశస్తిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్, నాయకులు ప్రశాంత్, సాయికృష్ణ, తరుణ్, కళాశాల ప్రిన్సిపాల్ రాందాస్, షీ టీం ఇన్చార్జి సునీత, సభ్యులు స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



నవతెలంగాణ - కాసిపేట

ప్రతి విద్యార్థి మొక్కల సంరక్షణకు, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని ముత్యంపల్లి డిప్యూటీ ఎఫ్ఆర్ఓ బి.ప్రవీణ్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృక్ష రక్షాబంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ఉపాధ్యాయులు, విద్యార్థులు చెట్లను నాటి వాటికి రాఖీలు కట్టించారు. విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యత వివరిస్తూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. చెట్లకు వివిధ రకాల పూలతో తయారు చేసిన రాఖీలను కట్టించి వారితో చెట్లను కాపాడటం బాధ్యతగా తీసుకోవాలని, మనం వాటిని కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పుష్పలత, అనసూర్య, అర్చన విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా వసీం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్టీలో కష్టపడే వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అన్నారు. పార్టీ నాయకులు వసీం రంజానికి టిపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని మంగళవారం పట్టణంలో అందజేశారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఛైర్మన్ షేక్ కలీం, పట్టణ అధ్యక్షులు నగేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ -వేమనపల్లి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కోళి వేణుమాధవ్‌రావు ఆధ్వర్యంలో నీల్వాయి మాజీ సర్పంచ్ రుద్రభట్ల లక్ష్మినారాయణ, మండల మాజీ కో అప్షన్ సభ్యులు హమీద్‌ఖాన్ పిలుపు మేరకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పఠాన్, అజ్మాయిల్, మండల కాంగ్రెస్ బీసీ సెల్ సీనియర్ నాయకులు గొల్లగట్టు బాపురావు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లింగాగౌడ్, యువ నాయకులు చెన్నూరి సంతోష్, చెన్నూరి రాజేష్, సులెమాన్ పాల్గొన్నారు.

ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవి

నవతెలంగాణ-సిరికొండ

ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్పవని లాల్ బహదూర్ శాస్త్రి అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని రిమ్మ గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆదివాసీలు డప్పు వాయిద్యాలతో, నృత్యాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని వీధులను పరిశీలించారు. 1982వ సంవత్సరంలో ఈ గ్రామాన్ని సందర్శించానని, అప్పటికి ఇప్పటికి చాలా తేడాలు ఉన్నాయన్నారు. గ్రామంలో అభివద్ధి పనులు చాలా బాగా జరిగాయని, తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గ్రామంలో వీధి, వీధికి సీసీ రోడ్లు, పరిశుభ్రత పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ అనిల్ కుమార్‌ను అభినందించారు. ఆదివాసీలు చాలా అమాయకులని, విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి గొప్ప స్థాయిలో నిలబడాలని అన్నారు. విద్యతోనే మనిషికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్‌లకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ దిలీప్ కుమార్, ఎంపీపీ అమత్ రావ్, సర్పంచ్ అనిల్ కుమార్, శంకర్ పటేల్, రవీందర్ పాల్గొన్నారు.

రూట్‌మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేలా రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ పై సెక్టార్, సెక్టార్ పోలీస్ అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేలా రూట్ మ్యాప్‌లను సిద్ధం చేయాలనీ సూచించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకునే సమయం, దూరం ఆధారంగా రూట్ మ్యాప్‌లను తయారు చేసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంప్ వంటి మౌళిక వసతులను కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటర్నెట్, రహదారి సౌకర్యం లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టర్, సెక్టర్ పోలీస్ అధికారులు, తహసీల్దార్ల సమన్వయంతో పూర్తీ నివేదికలను శుక్రవారం లోగా సమర్పించాలని ఆదేశించారు. అనంతరం సెక్టార్, సెక్టార్ పోలీస్ అధికారులతో కలెక్టర్ ఐవోట్ ఫర్ షూర్‌పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కుష్బూ గుప్త, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, ఆర్డీఓలు స్రవంతి, జీవాకర్, డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీలు ఉమేందర్, నాగేందర్, సెక్టర్, సెక్టర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు గాలిపెల్లి నాగన్న అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ రూరల్ తహసీల్దార్ దిలీప్ కుమార్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులో నరేందర్, ప్రభాకర్, ఓమన్న, నవీన్ ఉన్నారు.

ఘనంగా నోవంగ్ పండుగ

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కోసుపటేల్ గూడలో కుమురం వంశీయుల అధ్వర్యంలో సంస్కృతి సాంప్రదాయాలతో నోవంగ్ పండుగా ఘనంగా నిర్వహించారు. మంగళవారం పంట పొలాల్లో ప్రత్యేక పూజల అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కుమురం రావుజీ, కుమురం యాదోరావ్, కుమురం జంగుబాపు, కుమురం శ్రీవకుమార్, కుమురం జనార్ధన్, పాండు, శీను పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - కాసిపేట

దివ్యాంగులకు పించన్‌ను పెంచాడాన్ని దివ్యాంగులు స్వాగతిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం కాసిపేట మండల కేంద్రంలో తెలంగాణ వికలాంగుల వేదిక ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పించన్ రూ.3016 నుంచి రూ. 4016కు పెంచడంతో సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల వేదిక మండల అధ్యక్షులు నగురారపు సుమన్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కార్యదర్శి సంతోశ్, కిరణ్, వినయ్, భూక్య సునీత, రోజా, కళావతి. తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటి ఎదుట ఆశాల నిరసన

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే జోగు రామన్న నివాసం వద్ద ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే ఇంటి ఎదుట బైటాయించి తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించవద్దన్నారు. టీబీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని, వాలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశాలకు పని భారం తగ్గించి, జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలని, 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పీఆర్సీ, ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. 32 రకాల రిజిష్టర్‌లను ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. నాణ్యతతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే ఆశాలకు ప్రసూతి సెలవుల సర్క్యులర్‌ను జారీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కరంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ కార్యదర్శి సుజాత, ఆశ కార్యకర్తలు లత, ఆశ, మాధవి పాల్గొన్నారు.

చెవిలో పువ్వులతో ఏఎన్‌ఎంల నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలకు ఎలాంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండో ఏఎన్‌ఎంలు తెలంగాణ యూనిటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె మంగళవారంతో 15వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సమ్మె శిబిరంలో ఏఎన్‌ఎంలు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న మాట్లాడుతూ సమ్మె చేపట్టి 15 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మె ఉధతం చేస్తామని అన్నారు. 20 సంవత్సరాలుగా పని చేస్తున్నారని, అప్పుడే డీఎస్సీ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్, మెరిట్ ప్రకారం ఎంపికయ్యారని తెలిపారు. మళ్లీ వీరిని పరీక్ష రాయమనడం న్యాయం కాదన్నారు. వీరిని ఖాళీ పోస్టులలో సీనియారిటీ ప్రకారం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, ఇతర జీతభత్యాలు, సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం నాయకులు పుష్పాల, సావిత్రి, ఆనందబాయి, విజయ సుందరి, వెంకటమ్మ, పద్మ, మమత పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలకు కంది మద్దతు...

కలెక్టరేట్ ఎదుట సెకండ్ ఏఎన్‌ఎంలు చేపట్టిన సమ్మెకు కంది శ్రీనివాస్‌రెడ్డి మద్దతు తెలిపారు. శిబిరాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. 20 ఏళ్ల నుండి నిబద్ధతతో సేవలందిస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుందని అన్నారు. ఎటువంటి రాత పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏమాత్రమూ అధైర్యపడొద్దని, పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు, షకీల్, నాగర్కర్ శంకర్, మాజీ సర్పంచ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రాజ్ మహమ్మద్, కొండూరి రవి, మానే శంకర్, ముఖీమ్, సయ్యద్ కర్మ, అమ్జద్ ఖాన్, హరీష్ రెడ్డి, షేక్ మహమూద్, పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ ఉద్యోగుల నిరసన

- రిలే దీక్షలకు కంది శ్రీనివాస్‌రెడ్డి సంఘీభావం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సమగ్రశిక్షలో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం కలెక్టరేట్ సమ్మె శిబిరం నుండి ఎన్టీఆర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ బతుకమ్మ ఆడుతూ వినూత్న నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హెూరెత్తించారు. తమ న్యాయబద్ధమైన తమ డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధతం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఓ వైపు ప్రభుత్వం వివిధశాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తుంటే విద్యార్హతలు, అనుభవం ఉన్న సమగ్రశిక్షలోని ఉద్యోగుల పట్ల వివక్ష చూపడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెరిట్ ప్రాతిపదికన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిని పాటిస్తూ ఎంపికై సమగ్ర శిక్ష ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను నెరవేర్చేవరకూ తమ పోరాటం సాగిస్తామన్నారు.

రిలే దీక్షలకు కంది సంఘీభావం..

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై తెగించి కొట్లాడితేనే సాధ్యమవుతాయని కాంగ్రెస్ ఆదిలాబాద్ నాయకుడు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలు చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని కంది శ్రీనివాసరెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యోగుల పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకుంటోందని అన్నారు. క్రమబద్ధీకరణ చేస్తానని సీఎం కేసీఆర్ నమ్మించి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది ఎన్నికల సమయమని, డిమాండ్లను ఖచ్చితంగా నెరవేర్చాల్సిన సందర్భమని పేర్కొన్నారు.

మేము విద్యార్థులమా..! స్కావెంజర్లమా..!

నవతెలంగాణ-ఉట్నూర్



కళాశాలలో చదువుకునేందుకు వచ్చిన విద్యార్థుతోనే కళాశాలలోని అన్ని పనులు చేయించడంతో తాము విద్యార్థులమా? స్కావెంజర్లమా అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కేబి ప్రాంగణంలోని గురుకుల బాలికల జూనియర్ కళాశాల ఆవరణ ముందు ధర్నా చేశారు. గిరిజన బాలికల విద్యార్థులు పూజ, స్రవంతి, కళ్యాణి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న బాత్ రూంలకు తలుపులు లేవని, మరుగుదొడ్లను విద్యార్థుల చేతనే కడిగిస్తున్నారని ఆరోపించారు. మీ పిల్లలు అయితే ఇలానే చేయిస్తారా అని ప్రశ్నించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని ఇటీవల ఐటీడీఏ పీఓను కలసి విన్నవించమన్నారు. సంబంధిత అధ్యాపకులు లేని సమయంలో ఎంగేజ్ చేస్తే ఇతర అధ్యాపకులను తరగతి గదిలోకి ఎలా రాణించారని వైస్ ప్రిన్సిపల్ బెదిరింపులకు పాల్పడుతున్నారని కన్నీటి పర్యాంతమయ్యారు. ఆమెను వెంటనే తొలగించాలని లేని పక్షంలో ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ధర్నా విషయం తెలుసుకున్న గురుకులాల ఆర్సీవో గంగాధర్, పోలీసులు అక్కడికి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలలో నెలకొన్న సమస్యలను పీఓ దష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విదంగా చూస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.